www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

VIGNAN'S
FOUNDATION FOR SCIENCE, TECHNOLOGY & RESEARCH
NAAC A+ | ABET | NIRF 72
వీశాట్ ర్యాంకులు, జేఈఈ మెయిన్స్, ఇంటర్ మార్కుల ఆధారంగా
ఏప్రిల్ 16 నుంచి 20 వరకు కౌన్సిలింగ్
Guntur | Hyderabad. Mobile : 7799 427 427

మంగళవారం | 15-4-2025 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 23 సంచిక (Issue) : 15 | శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, చైత్రమాసం, బహుళ పక్షం, తిథి: విదియ ఉ.10.56 తదియ, నక్షత్రం: విశాఖ తె.3.10 అనూరాధ. వర్జ్యం: ఉ.6.30-8.18, దుర్ముహూర్తం: ఉ.8.31-9.21, రా.10.15-రా.10.59, అమృతఘడియలు: సా.5.17-7.04, రాహుకాలం: మ.3.00-4.30, సూర్యోదయం: 6.02, సూర్యాస్తమయం: 6.27 | అనంతపురము సిటీ**

Ananthapuramu | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



విజ్ఞాన్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ

48 years of Academic Excellence

ఆర్థిక మాంద్యం ముంచుకొస్తున్నా..
ప్రపంచ దేశాల్లో క్లిష్ట పరిస్థితులున్నా..
దేశీయ మార్కెట్ నెమ్మదించినప్పటికీ..

మన యువత గొప్ప గొప్ప ఉద్యోగాలు సాధించాలి.. దిగువ, మధ్యతరగతి కుటుంబాలు పైస్థాయికి ఎదగాలి...

– అదే ధ్యేయం.. అదే లక్ష్యంతో...

నాలుగు సంవత్సరాల క్రితం అడ్మిషన్స్‌కి యూనివర్సిటీలో చేరిన విద్యార్థులలో **80-85%** మందికి ఉద్యోగాలు కల్పిస్తామని దృఢంగా చెప్పాము. దీనికి అనుగుణంగా ఇప్పుడు నాలుగో సంవత్సరం విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధించారు. ప్రతిభావంతులే కాకుండా సాధారణ స్థాయి విద్యార్థులు కూడా ఉన్నత ఉద్యోగాలు సాధించారని తెలియజేయుటకు ఆనందిస్తున్నాము.

COURSES OFFERED IN GUNTUR

Undergraduate Programs

- Agricultural Engineering
- Biotechnology
- Bioinformatics
- Biomedical Engineering
- Chemical Engineering
- Civil Engineering
- Computer Science Engineering
- CSE - Artificial Intelligence & Machine Learning
- CSE - Cyber Security
- CSE - Computer Science & Business Systems
- CSE - Data Science
- CSE - Internet of Things (IoT)
- Electronics and Communication Engg.
- Electronics and Communication Engg. - VLSI
- Electrical and Electronics Engineering
- Food Technology
- Information Technology
- Mechanical Engg
- Robotics & Automation
- Textile Technology / Technical Textile
- BBA
- BCA
- B.Sc (MSCs)
- B.Sc (Hons) Agriculture
- B.Sc (Actuarial Science | Data Science | Psychology)
- B.Pharmacy
- Pharm.D
- BA LLB (Hons)
- BBA LLB (Hons)
- Diploma - CSE | ECE | EEE | MECH

Post-Graduate Programs

- M.Tech (VLSI | Power Electronics and Drives | CSE | Electric Vehicle Technology | Food Processing Technology | Machine Design | Farm Machinery | Structural Engineering | Biotechnology | Internet of Things)
- MBA
- MCA
- BBA+MBA (5 yrs Integrated Course)
- M.A. - English
- M.Sc - Data Science
- M.Sc - Chemistry
- M.Sc - Organic Chemistry
- M.Sc - Psychology
- M. Pharmacy

Ph.D. in Engineering, Science & Humanities, Management and Pharmacy.

COURSES OFFERED IN HYDERABAD

Undergraduate Programs

- Biotechnology
- Bioinformatics
- Computer Science Engineering
- CSE - Artificial Intelligence & Machine Learning
- CSE - Cyber Security
- CSE - Data Science
- ECE
- Information Technology
- BBA
- BCA
- B.Com
- B.Sc (Psychology)
- B.Pharmacy

Post-Graduate Programs

- M.Tech (CSE | VLSI | Embedded System | EV Technology)
- MBA
- MCA
- M.Sc - Data Science
- M.Sc - Psychology
- M.Sc - Pharmaceutical Chemistry

Ph.D

(CSE | ECE | Management | Chemistry | Physics | Biotechnology)

ఈ లక్ష్యాలను సాధించడానికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు...

- విద్యార్థుల ప్రణాళికలో ప్రాజెక్ట్ ఆధారిత పాఠ్యాంశాలను మాత్రమే కాకుండా ఇప్పుడున్న ఐటీ ఉద్యోగాలు అందుకోవడానికి అన్ని కోర్సుల్లో కంప్యూటర్స్‌కు సంబంధించిన అనేక అంశాలను **30% నుంచి 40%** వరకు చేర్చటం.
- బహుళజాతి సంస్థలకు అవసరమైన టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడానికి ప్రతి కోర్సులో ప్రాజెక్టులను విద్యార్థులు కలిసి నిర్వహించేలా చూడటం.
- ప్రాక్టికల్ ఓరియెంటెడ్ టెక్నికల్ శిక్షణ.
- కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరచటానికి కేంబ్రిడ్జి యూనివర్సిటీతో ఒప్పందం.
- విద్యార్థులకు సివిల్ సర్వీసెస్‌తోపాటు ఇతర కాంపిటీటివ్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ.
- శారీరక దృఢత్వానికి (ఫిజికల్ ఫిట్‌నెస్) అత్యంత ప్రాధాన్యతనిచ్చి వాటికి మార్కులను కేటాయించి, ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉండేలా చూడటం.
- ఈ ప్రయత్నాలన్నింటి వలనే ప్రతి విద్యార్థి విషయపరిజ్ఞానంతో పాటు స్పష్టమైన భావప్రకటన, టీమ్‌స్పిరిట్, సృజనాత్మకతతో కూడిన పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణం జరిగి అనేక మల్టీనేషనల్ కంపెనీల్లో పెద్ద పెద్ద ఉద్యోగాలు సాధించగలిగారు.

85-90 శాతం ఉద్యోగాలు*
10-15 శాతం ఉన్నత చదువులు

ప్రతిభకు ప్రోత్సాహం (స్కాలర్‌షిప్పులు)

- జేఈఈ, ఎంసెట్, వీశాట్, ఇంటర్మీడియట్‌లలో ప్రతిభ ఆధారంగా స్కాలర్‌షిప్పులు.
- ప్రతి ఏడాది రూ. 16 కోట్ల నుంచి రూ. 20 కోట్లకు పైగా స్కాలర్‌షిప్పులు.

వీశాట్ ర్యాంకులు, జేఈఈ మెయిన్స్, ఇంటర్ మార్కుల ఆధారంగా ఏప్రిల్ 16 నుంచి 20 వరకు కౌన్సిలింగ్

మెరిట్ ఆధారంగా B.Tech/B.Pharmacy/Pharm-D B.Sc (Hons) Agriculture స్కాలర్‌షిప్‌లు

Scholarships*		75%	50%	25%	10%
V-SAT (Rank)		-	1 - 50	51 - 200	201 - 2000
JEE Mains (Percentile)*		Above 95	89 - 94.9	80 - 88.9	70 - 79.9
EAPCET (Rank) (AP & TS)	MPC	Below 10000	10001-20000	20001-35000	35001-40000
	BiPC	Below 4000	4001-10000	10001-25000	25001-35000
NEET (State Rank)		Below 10000	10001-15000	15001-25000	25001-35000
CBSE + 2		-	Above 450	425 - 449	375-424
AP / TS (Inter Marks)		-	Above 970	950 - 969	920-949

గమనిక : ఇంటర్‌లో 60% కి పైగా సాధించిన విద్యార్థులు మాత్రమే అడ్మిషన్‌కు అర్హులు

రెండు తెలుగు రాష్ట్రాలలో **ABET** (అమెరికా) **అక్రిడిటేషన్** సాధించిన మొట్టమొదటి యూనివర్సిటీ

విజ్ఞాన్స్

Foundation for Science, Technology & Research

(డీమ్డ్ టు బి యూనివర్సిటీ)

(Estd u/s 3 of UGC Act of 1956)

GUNTUR | HYDERABAD

ABET (CSE, EEE, ECE, MECH, BT) | NAAC GRADE A+ | NIRF RANK 72nd

వడ్లమూడి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్
Cell : 7799 427 427, 79819 89595
99499 83666, 95815 08798

రామోజీ ఫిల్మ్ సిటీ దగ్గర, దేశ్‌ముఖి, హైదరాబాద్
Cell : 93984 40311, 98661 81233

విజయవాడ, పశ్చిమ గోదావరి - 88855 59373, 99515 26483 గుంటూరు, నెల్లూరు, ఒంగోలు - 83286 66589 వైజాగ్, తూర్పు గోదావరి - 91004 68711, 98855 58433 ఖమ్మం - 93942 44999 రాయలసీమ - 80999 16859 రంగారెడ్డి - 63005 86164, 63028 27990 వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ - 96767 06159 నల్గొండ, మిర్యాలగూడ - 63011 44266

మాజీ సైనికుడి కన్నుమూత



హిందూపురం అర్బన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పాకిస్థాన్‌తో 1971లో జరిగిన యుద్ధంలో పాల్గొన్న జవాను ఆదినారాయణ(86) సోమవారం తన ఇంట్లో కన్నుమూశారు. పట్టణానికి చెందిన ఆయన 24 ఏళ్లపాటు భారత సైన్యంలో పనిచేశారు. వయోభారంతో ఆయన తుదిశ్వాస విడిచారు. పలువురు ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదినారాయణకు భార్య, కుమార్తె, ముగ్గురు కుమారులు ఉన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి: జేసీ



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జేసీ అభిషేక్‌కుమార్

పుట్టపర్తిటౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేసి జీవితాన్ని త్యాగం చేసిన భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో నేటి యువత ముందుకుసాగాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. సమాజంలో అందరికి సమాన హక్కులు కల్పించడానికి అంబేడ్కర్ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. రాజ్యాంగంలో బడుగు, బలహీనవర్గాలకు రిజర్వేషన్ కల్పించి సమాజంలో అందరితో సమానంగా జీవించడానికి హక్కులు కల్పించారని కొనియాడారు. రాజ్యాంగాన్ని ప్రజలందరూ గౌరవించి సమ సమాజ స్థాపనకు కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో విజయసారథి, ఏఓ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి అంబేడ్కర్: ఎస్పీ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎస్పీ రత్న

పుట్టపర్తి రూరల్(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మహోన్నత వ్యక్తి అని, ఆయన ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకాలని ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికే స్ఫూర్తిదాయకం అన్నారు. అంటరానితనం, అస్పృశ్యత, సామాజిక అసమానతలను పోగొట్టిన మహోన్నత వ్యక్తిగా అభివర్ణించారు. కార్యక్రమంలో డీఎస్పీలు శ్రీనివాసులు, ఆదినారాయణ, నర్సింగప్ప, సీఐ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖాద్రీ గిరి ప్రదక్షిణ



గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

కదిరి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పట్టణానికి సమీపంలోని ఖాద్రీ (కదిరికొండ) గిరిప్రదక్షిణకు సోమవారం భక్తులు తరలి వచ్చారు. శ్రీమత్ ఖాద్రీలక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా స్థానిక నరసింహస్వామి ఆలయం నుంచి కదిరి కొండ వరకు పాదయాత్రగా వచ్చారు. అనంతరం కదిరి కొండ చుట్టూ వేలాదిమంది భక్తులు ప్రదక్షిణ చేశారు. నరసింహస్వామి మొదట కదిరి పట్టణం వద్దనున్న కొండపై పాదం మోపారని, అందుకే ఈప్రాంతం ఖాద్రీ క్షేత్రమైందని భక్తుల విశ్వాసం. ప్రతినెలా స్వాతి నక్షత్రం రోజున ఖాద్రీ గిరి ప్రదక్షిణలో వందలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, వంశీకృష్ణ, తలుపుల గంగాధర్, శరత్‌కుమార్‌రెడ్డి, కుటాల లక్ష్మణ్, టీడీపీ నాయకుడు పవన్‌కుమార్‌రెడ్డి, కునక పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



అమృతవల్లి సదన్

స్వామీ..

క్షమించు..!

ఖాద్రీశుడి ఆలయంలో ఇష్టారాజ్యం

కదిరి లక్ష్మీనారసింహుడి క్షేత్రం ఈఓ కార్యాలయం ప్రక్షాళన కోసం ఎదురు చూస్తోంది. ఆలయంలోని పలు విభాగాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహారం నడుస్తోంది. ఆలయ దుకాణాల్లో అధిక ధరలతో భక్తులను దోపిడీ చేస్తున్నారు. భక్తులకు వసతులు కల్పించాల్సిన ఆలయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు గడిచిన బ్రహ్మోత్సవాల సేవల్లో లోపాలే మంచి ఉదాహరణగా నిలుస్తున్నాయి. ఆలయ అధికారులు బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే బ్రహ్మోత్సవం రోజున రథం యథాస్థానానికి చేరడానికి ఏడు గంటలకు పైగా సమయం పట్టింది. ఏడాది కాలంగా ఆలయ ధర్మకర్తల కమిటీ లేకపోవడం కూడా సేవల్లో లోపాలు, అధికారుల్లో ఉదాశీనతకు కారణంగా తెలుస్తోంది.

- పలుకుబడి ఉంటే సత్వర దర్శనం
- అధిక ధరలతో భక్తుల దోపిడీ
- ఆలయంలో పడకేసిన పారిశుధ్యం
- గదుల కేటాయింపులో చేతివాటం
- ప్రక్షాళన కోసం భక్తుల ఎదురుచూపు?

కదిరి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): కదిరి లక్ష్మీనారసింహుడి ఆలయంలోని పలు విభాగాల్లో వివిధ స్థాయిల్లో అధికారులు, ఉద్యోగు లు పనిచేస్తున్నారు. ముఖ్యంగా లడ్డూ ప్రసాదం, అన్నదానం, సెక్యూ రిటీ, పారిశుధ్యపనులు, కల్యాణ కట్ట, గదుల కేటాయింపులు, వివిధ రకా ల దుకాణాలు ఇలా అనేక విభాగాలు ఉన్నాయి. వీటన్నింటిని నియంత్రించడానికి ఆలయ కార్యనిర్వహణాధికారి(ఈఓ) ఉన్నారు. అయితే ఇటీవల కాలంలో ఈ విభాగాల్లో ఉద్యోగులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు భక్తులు చెబుతున్నారు. ఏదైనా సమస్యపై అడుగుదా మంటే సమాధానం చెప్పేవారే లేరని పలువురు వాపోతున్నారు. ప్రతి దాన్ని డబ్బు దృష్టితోనే చూస్తున్నట్లు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కానరాని అన్నదానం రసీదులు



అన్నదానానికి భక్తులు ఇచ్చిన బియ్యం

అన్నదానానికి ఎంతో మంది భక్తులు బియ్యం, బేడలు, ఇతర వస్తువులు వితరణ చేస్తుంటారు. వారందరికి రసీదు ఇవ్వాలి. బ్రహ్మోత్సవాల సమయంలో వందల కిలోల బియ్యం, ఇతర సరుకులు ఇచ్చినా వాటికి రసీదులు ఇవ్వలేదని పలువురు భక్తులు చెబుతున్నారు. అలాగే అన్నదాన సత్రం చిన్నది కావడం వల్ల భక్తులకు అసౌకర్యంగా ఉంది. అన్నదాన సత్రాన్ని ఆధునికీకరించాలని భక్తులు కోరుతు న్నారు.



లడ్డూలో కొరవడిన నాణ్యత

ఆలయానికి వచ్చే భక్తులకు శ్రీవారి దర్శనం తర్వాత అతి ముఖ్యమైనది లడ్డూ ప్రసాదం. భక్తులు ఎంతో పవిత్రమైదిగా లడ్డూను భావిస్తారు. అలాంటి లడ్డూలో గత కొంతకాలంగా నాణ్యత కొరవడిందని భక్తులు చెబుతున్నారు. ఇక్కడ రెండు రకాల లడ్డూలు తయారవుతున్నాయని భక్తులు చెబుతున్నారు. లడ్డూ తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని భక్తులు చెబుతున్నారు. దొడ్ల కాని హెరిటేజ్ కంపెనీ నెయ్యి వాడాల్సి ఉండగా ఇతర కంపెనీల నెయ్యి వాడుతున్నట్లు సమాచారం. టోకన్లు లేకుండానే లడ్డూ ప్రసాదం అమ్ముతున్నట్లు తెలిసింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎన్ని లడ్డూలు తయారుచేశారు? ఎన్ని అమ్మారో లెక్క పత్రం లేకుండా పోయినట్లు తెలుస్తోంది.

సెక్యూరిటీ చేతివాటం

సెక్యూరిటీ సిబ్బంది నిర్వాకం వల్ల ఆలయంలో సామాన్య భక్తులు స్వామివారి దర్శనానికి గంటలకొద్దీ వేచి ఉండాల్సి వస్తోంది. అయితే పలుకుబడి ఉన్న వారిని మాత్రం క్షణాల్లో స్వామి వారి చెంతకు సెక్యూరిటీ సిబ్బంది చేరుస్తున్నట్లు భక్తులు వాపోతున్నారు. ముఖ్యంగా కర్ణాటక నుంచే వచ్చే భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు చెబుతున్నారు. కొంతమంది సెక్యూరిటీ గార్డులు చేతి వాటం ప్రదర్శించి వచ్చిన వారిని దర్శనానికి తీసుకెళుతున్నట్లు సమాచారం.

పారిశుధ్యం... అధ్వానం

ఆలయంలో పారిశుధ్యం పడకేసినట్లు భక్తులు చెబుతున్నారు. ఆలయానికి సంబంధించిన గదుల్లో మరుగుదొడ్లు ఉపయోగించడానికి వీలు లేకుండా ఉంటాయని చెబుతున్నారు. అన్నదాన సత్రం పక్కన ఉన్న పబ్లిక్ మరుగుదొడ్లు కూడా భక్తులు వినియోగించలేని స్థితిలో ఉన్నాయి. నీళ్ల రాకపోవడం, శుభ్రం చేయకపోవడంతో భక్తులు వాటిలోకి వెళ్లాలంటేనే ఇబ్బంది పడుతున్నట్లు చెబుతున్నారు.

ఆఫ్‌లైన్‌లోనే గదులు..

ఆలయంలో దాదాపు 75గదుల వరకు భక్తుల వసతి కోసం ఉన్నాయి. ఇందులో ఆలయంలో 28, అమృతసదన్‌లో మరో 30 గదులు, మరో 10 గదులు ఆలయానికి సమీపంలో ఉన్నాయి. ఇవన్నీ ఆఫ్‌లైన్‌లోనే తీసుకోవాలి. దూర ప్రాంతాల నుంచి వీటిని ముందస్తుగా బుక్ చేసుకోవడానికి వీలు లేదు. భక్తులు ఎవరు ముందుగా వస్తే వారికి గదులు కేటాయిస్తున్నారు. ఇందులో కూడా పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని భక్తులు వాపోతున్నారు. ఒక గది తీసుకున్నవారు 24 గంటల కంటే ముందే ఖాళీ చేసి ముందు వెళితే వారి గదిని అనధికారికంగా ఇతరులకు కేటాయించి సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. గతంలో కూడా ఇది పెద్ద ఎత్తున జరిగినట్లు తెలిసింది. కేవలం ఆన్‌లైన్ లేకపోవడం వల్లే ఇటువంటి జరుగుతున్నాయి.

వసతుల్లేని కల్యాణకట్ట

ఆలయం ఆధ్వర్యంలో కల్యాణకట్ట(తలనీలాలు ఇచ్చే ప్రదేశం)ను అమృతసదన్‌లో నిర్వహిస్తున్నారు. అక్కడ భక్తులు స్నానం చేయడానికి కూడా సరైనా వసతులు లేవు. భక్తులు స్నానం చేసిన నీళ్లు బయటకు వెళ్లడానికి వీలు లేకుండా ఉంది. నీరు



నిల్వ ఉండి కంపు కొడుతున్నాయి. మహిళలు స్నానం చేసిన తరువాత దుస్తులు మార్చుకోవడానికి సరైన సౌకర్యం లేదు. దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



ఆలయంలో ఉన్న చెప్పులషాపు, లగేజీ కౌంటర్

ఆలయ దుకాణాల్లో అధిక ధరలు

ఆలయ ఆధ్వర్యంలో పలు దుకాణాలు ఉన్నాయి. వీటికి సంవత్సరానికి ఒకసారి టెండర్లు నిర్వహించి, హెచ్చు పాటదార్లకు కేటాయిస్తారు. టెంకాయలు, చెప్పులు షాపు, సెల్‌ఫోన్ లాకర్, బొమ్మల స్టాల్ వంటివి ఉన్నాయి. ప్రస్తుతం టెంకాయల షాపు టెండర్ కాలం ముగియడంతో విక్రయించలేదు. చెప్పుల షాపునకు సమయం ముగిసినా కొనసాగిస్తు న్నారు. ఇక్కడ జతకు రూ.5 తీసుకోవాల్సి ఉండగా రూ.10 తీసుకుంటు న్నారు. సెల్‌ఫోన్, బ్యాగులలాకర్‌లో ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. సెల్‌ఫోన్‌కు రూ. 5 వసూలు చేయాల్సి ఉండగా రూ.10 నుంచి రూ.20 వరకు వసూలు చేస్తున్నారు. ఇక బ్యాగులకైతే రూ.10 వసూలు చేయాల్సి ఉండగా రూ. 40 నుంచి రూ.100 వరకు వసూలు చేస్తున్నారు. ఈ దోపిడీని భక్తులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని భక్తులు వాపోతున్నారు.

నా బోరునే అడ్డుకుంటావా..?

వీఆర్వోను దబాయించిన పుట్టపర్తి సీఐ

యథేచ్ఛగా పట్టపగలే బోరు వేసిన వైనం



బోరు వేస్తున్న దృశ్యాలను ఫోన్‌లో చిత్రీకరిస్తున్న వీఆర్వో సుభాషిణి

హిందూపురం అర్బన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): 'నేను పుట్టపర్తి సీఐని.. నా బోరునే అడ్డుకుంటావా.. నేను ఉన్నతాధికారులతో మాట్లాడుకుంటాను.. మీరు అక్కడి నుంచి వెళ్లిపోండి..' అంటూ మహిళా వీఆర్వోను పుట్టపర్తి సీఐ సురేష్ దబాయించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హిందూపురం పట్టణ నడిబొడ్డులోని నానెప్ప నగర్‌లో పట్టపగలే యథేచ్ఛగా బోరు వేస్తున్నారు. విషయం తెలుసుకుని వీఆర్వో సుభాషిణి అక్కడికి వెళ్లి బోరు వేయడానికి అనుమతి ఉందా అని అడిగారు. అక్కడి వ్యక్తి సీఐ సురేష్‌కు ఫోన్ చేసి ఇచ్చి మాట్లాడమన్నారని, మీరు అక్కడి నుంచి వెళ్లిపోండి అని గట్టి స్వరంతో మాట్లాడినట్లు వీఆర్వో సుభాషిణి తెలిపారు. ఈ విషయం ఆర్ఐకు తెలుపగా.. ఆయన తహసీల్దార్‌ను సంప్రదించి అక్కడి నుంచి వచ్చేయాలని తెలిపారని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్కడి నుంచి వెళ్లిపోయానని ఆమె వివరించారు. హిందూపురంలోని శ్రీకంఠపురం, నానెప్పనగర్ తదితర ప్రాంతాల్లో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నాయని, అక్కడ బోర్లు వేయడానికి అనుమతులు ఇవ్వకూడదని ఇటీవల కలెక్టర్ కూడా చెప్పినట్లు సమాచారం. చట్టాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ అధికారే.. వాళ్లా చట్టాన్ని అతిక్రమించి బోరు తవ్వడం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు. మహిళా వీఆర్వోతో సీఐ మాట్లాడిన తీరుపై తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది మండిపడుతున్నారు.

అక్కపై కేసు.. గొంతు కోసుకున్న తమ్ముడు



గొంతు కోసుకుని.. ఎక్సైజ్ స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న చిన్నా

మడకశిర టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): తన అక్కపై ఎక్సైజ్ అధికారులు అక్రమ కేసు బనాయించారంటూ తమ్ముడు గొంతు కోసుకుని, ఆందోళనకు దిగాడు. పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన చిన్నా ఎక్సైజ్ పోలీసు స్టేషన్ ముందు గొంతు కోసుకున్నాడు. కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఆందోళనకు దిగాడు. ఎస్సీ కాలనీకి చెందిన మాధవి ఇంట్లో సోమవారం ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేశారు. మద్యం బాటిళ్లు దొరికాయంటూ ఆమెపై కేసు నమోదు చేసి, అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న ఆమె తమ్ముడు కుటుంబ సభ్యులతో కలిసి ఎక్సైజ్ పోలీసు స్టేషన్ వద్దకు చేరుకున్నాడు. బ్లేడుతో గొంతు కోసుకుని, ఆందోళనకు దిగాడు. తన బావ తాగేందుకు తెచ్చుకున్న మద్యాన్ని పోలీసులు గుర్తించి, కేసు కట్టారని ఆరోపించాడు. భర్తను వదిలి మాధవిని అరెస్టు చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించాడు. గాయపడిన చిన్నాను వెంటనే పోలీసులు మడకశిర ఆస్పత్రికి తరలించారు. మద్యం బాటిళ్లు దొరకడంతోనే మాధవిని అరెస్టు చేశామని ఎక్సైజ్ ఎస్ఐ శంకర్ అన్నారు. కానీ ఎన్ని బాటిళ్లు దొరికాయో చెప్పలేదు.

అలరించిన సంగీత కచేరి

ముగిసిన తమిళ, కేరళ నూతన సంవత్సర వేడుకలు



గాన కచేరి నిర్వహిస్తున్న అభిరామి, సాయివిఘ్నేష్ బృందం, హాజరైన భక్తులు

పుట్టపర్తి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంతులో సోమవారం తమిళ, కేరళ నూతన సంవత్సర వేడుకలు ముగిశాయి. ఉదయం సత్యసాయి మహాసమాధిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. కేరళ భక్తులు సత్యసాయి ప్రేమతత్వంపై భక్తిగీతాల ఆలాపన చేపట్టారు. అనంతరం ప్రముఖ సంగీత గాయకురాలు అభిరామి, అజయ్ బృందం సంగీత గాన కచేరి నిర్వహించారు. కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పురుషోత్తమన్ వేడుకల్లో పాల్గొన్నారు. సాయంత్రం తమిళనాడు నూతన సంవత్సరం వేడుకలు ముగిశాయి. ఈ సందర్భంగా సాయివిఘ్నేష్ బృందం సంగీత గాన కచేరి నిర్వహించింది. రెండు రాష్ట్రాల భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.



ప్రొద్దుటూరు నుంచి వెనక్కి వచ్చిన కందుల లారీలు

కొనుగోలు కేంద్రాల్లో గోల్‌మాల్..!

- దళారులతో కుమ్మక్కైన కొందరు నిర్వాహకులు
- వారి నుంచే అధికంగా కొనుగోలు
- అసలైన రైతులకు అన్యాయం
- రిజిస్ట్రేషన్ చేసుకున్నా.. ఫలితం శూన్యం..
- 13 లారీల కందులు నాసిరకంగా ఉన్నట్లు నిర్ధారణ
- వెనక్కి పంపిన ప్రొద్దుటూరు గోదాము అధికారులు

దళారీల కందులు!

అనంతపురం అర్బన్/పుట్టపర్తి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి జిల్లాలో కందుల కొనుగోలులో గోల్‌మాల్ వ్యవహారం నడుస్తోంది. జిల్లాలోని కొన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అసలైన రైతులను పక్కన పెట్టి కొందరు దళారులు, వ్యాపారులతో కుమ్మక్కై, వారు తెచ్చిన కంది ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. మద్దతు ధరతో కందులు కొనుగోలు చేయాలంటే తప్పనిసరిగా ఎంతోకొంత డబ్బుగానీ, 50 క్వింటాళ్లకు క్వింటా కందులు అదనంగా ఇవ్వాలని షరతు పెట్టినట్లు తెలిసింది. బహిరంగ మార్కెట్‌లో కంటే మద్దతు ధర ఎక్కువగా ఉండటంతో తప్పని పరిస్థితుల్లో కొందరు రైతులు ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అడిగిన మేరకు ఒప్పుకునే పరిస్థితి నెలకొంది. పలు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎక్కువ శాతం వ్యాపారులు, దళారులు తెచ్చే కందులను మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణాలోపమే ఇందుకు కారణమన్న విమర్శలున్నాయి. కార్యాలయంలోని కొందరు సిబ్బందికి పెత్తనం అప్పగించి, బాధ్యత కలిగిన అధికారులు మిన్నకుండిపోతున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి.



ప్రొద్దుటూరు గోదాములో కందుల నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

దళారులతో కుమ్మక్కు

రైతుల నుంచి కనీస మద్దతు ధరతో కందులు కొనుగోలు చేసే బాధ్యతను ఏపీ మార్క్‌ఫెడ్‌కు ప్రభుత్వం అప్పగించింది. ఆ అధికారులు.. రైతు ఉత్పత్తిదారుల సంఘా(ఎఫ్‌పీఓ)లు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘా(పీఏసీఎస్)లకు కొనుగోలు బాధ్యతలు అప్పగించారు. శ్రీసత్యసాయి జిల్లాలో 20 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. గతేడాది డిసెంబరు మొదటి వారంలో రైతు సేవాకేంద్రాల్లో పేర్ల నమోదు ప్రక్రియ మొదలు పెట్టారు. ఈ ఏడాది జనవరి 20వ తేదీ నుంచి కొనుగోళ్లు ఆరంభించారు. ఈసారి జిల్లాకు 7,200 మెట్రిక్ టన్నుల కందులు కొనుగోలు చేయాలని టార్గెట్ ఇచ్చారు. ఇప్పటిదాకా 6,400 మెట్రిక్ టన్నులకుపైగానే కొనుగోలు చేశారు. శ్రీసత్యసాయి జిల్లాలో 2024-25 ఖరీఫ్‌లో 92,750 ఎకరాల్లో కంది పంట సాగు చేశారు. 28,642 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని ఆ శాఖ అధికారులు అంచనా వేశారు. తక్కువ మోతాదులో కొనుగోలు చేసేందుకు టార్గెట్ విధించడం రైతులకు ఇబ్బందికరంగా మారింది. సందట్లో సడేమియా అన్న చందంగా కొందరు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు.. దళారులు, వ్యాపారులతో కుమ్మక్కై వారు తెచ్చిన కందులను కొనుగోలు చేసేందుకు మక్కువ చూపుతూ జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలు మండలాల్లో రాజకీయ నాయకులు సిఫార్సు చేసిన వారి పంటను మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్న విమర్శలున్నాయి. పలు కేంద్రాల పరిధిల్లో నిజంగా కంది పంట సాగు చేసిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నా వారి గురించి పట్టించుకునే నాథుడే కరువైనట్లు సమాచారం. వీరి నిర్వాకం మూలంగా రైతులకు మద్దతు ధర కల్పించి, ఆదుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పడుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బహిరంగ మార్కెట్‌లో కందులు క్వింటా రూ.6 వేల నుంచి రూ.6200 పలుకుతోంది. ప్రభుత్వం క్వింటా మద్దతు ధర రూ.7550తో కొనుగోలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కొందరు కేంద్రాల నిర్వాహకులు పలు రకాలుగా మభ్యపెడుతూ సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలున్నాయి. ఈనెల 20వ తేదీతో కందుల కొనుగోలు ఆఖరు గడువుగా విధించారు. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నా తమ కందులు కొనుగోలు చేయకపోవడంతో ఏం చేయాలో తోచని అయోమయంలో బాధిత రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.

13 లారీల కందులు నాసిరకంగా నిర్ధారణ

శ్రీసత్యసాయి జిల్లా రొద్దం మండలం నుంచి ప్రొద్దుటూరులోని ఏపీ గిడ్డంగుల సంస్థ గోదాముకు గత నెల మొదటి వారంలో 13 లారీల కందులను తీసుకెళ్లారు. రొద్దం నుంచి పంపిన కందులు నాణ్యతగా లేవన్న కారణంతో అక్కడి గోదాము అధికారులు తిరస్కరించారు. స్థానిక ఆర్డీఓ, అధికారుల సమక్షంలో ప్రతి లాట్‌లోని కందుల నాణ్యతను పరిశీలించారు. నాసిరకంగా ఉన్నట్లు తేలడంతో 13 లారీల (ఒక్కో లారీ 30 మెట్రిక్ టన్నులు) 390 మెట్రిక్ టన్నుల కందులను వెనక్కి పంపారు. దళారులతో కుమ్మకై నాసిరకం కందులు కొనుగోలు చేయడమే ఇందుకు కారణమన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లాలో డబ్ల్యూడీఆర్‌ఏ (వేర్‌హౌస్ డెవలప్‌మెంట్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా) గుర్తింపు పొందిన గోదాములు అనంతపురం, గుంతకల్లు, బెలుగుప్ప, కణేకల్లు ప్రాంతాల్లో ఉన్నాయి. అప్పట్లో జిల్లాలోని గోదాములు ఖాళీగా లేకపోవడంతో ప్రొద్దుటూరు గోదాముకు తరలించారు. అక్కడి అధికారుల తనిఖీలో నాసిరకంగా తేలడంతో వెనక్కి పంపారు. ఆ 13 లారీల కందులను ఏం చేశారన్నది సందిగ్ధంగా మారింది. ప్రొద్దుటూరు గోదాము అధికారులే తిరిగి ఆ కందులను తీసుకున్నారని సంబంధిత అధికారులు చెబుతున్నారు. తాము తిరిగి తీసుకోలేదని ప్రొద్దుటూరు గోదాముల అధికారులు స్పష్టం చేస్తుండటం గమనార్హం. తిరస్కరించిన కందులను తిరిగి జల్లెడ పట్టి ఇతర గోదాములకు పంపించి ఉంటారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఆ విషయంపై సంబంధిత అధికారులు సమస్య ఏమీ లేదని చెబుతున్నారే తప్ప.. స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం.




ప్రొద్దుటూరు గోదాములో నాణ్యత పరిశీలనతో నాసిరకంగా తేలిన రొద్దం మండలం కందులు



ఏపీ మార్క్‌ఫెడ్ శ్రీ సత్యసాయి జిల్లా కార్యాలయం

అధికారుల పర్యవేక్షణాలోపం..

కందుల కొనుగోలులో సంబంధిత ఏపీ మార్క్‌ఫెడ్ అధికారుల పర్యవేక్షణాలోపంతోనే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియను తరచూ పరిశీలిస్తూ పర్యవేక్షించి ఉండుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్న వాదనలు వినిపిస్తున్నాయి. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుంటే తప్ప.. కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల ఆగడాలకు అడ్డుకట్ట పడే పరిస్థితి లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరి ఏ మేరకు జిల్లా యంత్రాంగం చొరవ చూపుతుందో వేచిచూడాల్సిందే.



భావప్రకటన స్వేచ్ఛను దుర్వినియోగం చేయొద్దు

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు: ఎస్పీ రత్న



మాట్లాడుతున్న ఎస్పీ రత్న

పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో కులమతాల మధ్య చిచ్చుపెట్టేవిధంగా వ్యాఖ్యలు చేసినా, భావప్రకటన స్వేచ్ఛను దుర్వినియోగం చేసినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ రత్న హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కదిరి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మున్వర్‌బాషా ఫేక్‌పట్టాలు సృష్టించి విక్రయించి సొమ్ముచేసుకున్న ఘటనలో ఆరు కేసులు నమోదు చేశామని అన్నారు. మున్వర్‌బాషాకు నోటీసులిచ్చి స్టేషన్‌కు పిలిపించి పలు విషయాల్లో విచారణ చేశామని తెలిపారు. పోలీసులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడాడని, ఇన్‌స్పెక్టర్ మాటలను రికార్డు చేసి సోషల్ మీడియాలో ఉంచి వర్గాల మధ్య చిచ్చు పెట్టేవిధంగా వ్యవహరించడంతో ఆయనపై కేసు నమోదు చేశామని అన్నారు. హిందూపురంలో కూడా మరో కేసు నమోదు చేశామని వివరించా రు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2)లో భావప్రకటన స్వేచ్ఛతో పాటు ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించరాదనే విషయాన్ని ప్రతిఒక్కరూ గమనించాలని తెలిపారు. గ్రూప్ అడ్మిన్లపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని, ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మత, కులపరమైన రెచ్చగొట్టేవ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్త వహించాలన్నారు. సమావేశంలో కదిరి డీఎస్పీ శివన్నారాయణస్వామి, సోషల్ మీడియా సీఐ తిమ్మారెడ్డి, ఎస్బీ ఎస్ఐ ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

డ్వామా విజిలెన్స్‌లో విచారణ

డ్వామా విజిలెన్స్ విభాగంలో విచారిస్తున్న విడపనకల్లు ఎస్ఐ ఖాజా హుస్సేన్



అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): డ్వామా విజిలెన్స్ విభాగంలో విచారణ చేశారు. విడపనకల్లులో ఉపాధిహామీ సిబ్బంది 8 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఉపాధి నిధులు రూ.18.75 లక్షలు దుర్వినియోగమైనట్లు తేల్చారు. పాల్తూరు, ఆర్.కొట్టాల, కరకముక్కల గ్రామాల్లోనే నిధులు దుర్వినియోగమయ్యాయి. జాబ్‌కార్డు లేకున్నా బిల్లులు చెల్లించినట్లు గుర్తించారు. ఈ అంశాలపై సోమవారం స్థానిక డ్వామా కార్యాలయంలో విడపనకల్లు ఎస్ఐ ఖాజాహుస్సేన్ డ్వామా విజిలెన్స్ విభాగం మల్లికార్జున, పర్వీష్‌ను, ఎస్ఆర్‌పీ లక్ష్మీనారాయణ, డీఆర్‌పీలు మహేశ్వరమ్మ, ఇంతియాజ్, నరేష్‌ను విచారించారు. నిధులు దుర్వినియోగమైన వివరాలు, ఎంత మొత్తం అనే కోణంలో విచారణ సాగించారు. ఇప్పటికే విడపనకల్లులోని 8 మంది ఉపాధి సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయగా.. విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



అగ్నిమాపక వారోత్సవాల్లో మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి శ్రీనివాసులు

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు ప్రారంభం



ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న రగ్బీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు

అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఏపీ రాష్ట్ర 10వ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ మెమోరియల్ రగ్బీ సీనియర్ పురుషులు, మహిళల పోటీలను సోమవారం స్థానిక నీలం సంజీవరెడ్డి స్టేడియంలో రగ్బీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2011లో రియో ఒలంపిక్స్‌లో రగ్బీని గుర్తించారని, ఏషియన్, ఎస్‌జీఎఫ్, నేషనల్ పోటీల్లో రగ్బీకి మంచి ఆదరణ ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 32 జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈనెల 23, 24వతేదీలలో మహిళలు, ఈనెల 26, 27వతేదీలలో గౌహతిలో జాతీయ స్థాయి రగ్బీ పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సుధా మోహన్‌రెడ్డి, ముఖ్యులు జానీశంకర్, సంపత్‌కుమార్, శ్రీనివాసులు రెడ్డి, రాజశేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మండల కన్వీనర్ అరెస్ట్

కానిస్టేబుల్‌పై దౌర్జన్యం.. బాధితుల సొమ్ము స్వాహాపై కేసులు

రాయదుర్గం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): విధుల్లో ఉన్న పోలీసు కానిస్టేబుల్‌పై దురుసుగా ప్రవర్తించి చెయ్యి చేసుకున్న కేసులో వైసీపీ గుమ్మఘట్ట మండల కన్వీనర్ గొల్లపల్లి గౌని కాంతారెడ్డిని ఆదివారం అర్థరాత్రి అరెస్టు చేసినట్లు సీఐ జయనాయక్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ఫిబ్రవరి 4వ తేదీన రాయదుర్గంలోని ఆర్టీఓ ఆఫీస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు చనిపోయారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించకుండా ప్రభుత్వ వైద్యశాల వద్ద గొల్లపల్లి, భూపసముద్రం గ్రామాలకు చెందిన వారిని పిలిపించి రోడ్డుపై ధర్నా చేశారు. రూ. 50 లక్షలు పరిహారం చెల్లించాకే పోస్టుమార్టం నిర్వహించాలని రోడ్డుపై బైఠాయించారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు విధుల్లో ఉన్న కానిస్టేబుల్ వీరేంద్రపై దురుసుగా ప్రవర్తించి చెయ్యి చేసుకున్నాడు. వైద్య చికిత్సల కోసం వచ్చిన రోగులకు ఇబ్బంది కలిగించి ట్రాఫిక్‌ను స్తంభింపజేసి ప్రజలకు ఆటంకం కలిగించడంతో కేసు నమోదు చేశారు. అదే విధంగా గుమ్మఘట్ట మండలం గొల్లపల్లికి చెందిన షేక్షావలి, షఫి అనే ఇద్దరు ద్విచక్రవాహనంలో వెళుతూ ప్రమాదంలో చనిపోయారు. వాహనానికి ఇన్సూరెన్స్ లేకపోవడంతో పెద్దల సమక్షంలో రూ.6లక్షల పరిహారం చెల్లించేలా కాంతారెడ్డి పంచాయతీ చేశాడని తెలిపారు. అప్పట్లో రూ. 1.25 లక్షలు మాత్రమే బాధితురాలు సలీమాకు చెల్లించి మిగిలిన రూ.4.75 లక్షల పరిహారం సొమ్మును కాంతారెడ్డి సొంతానికి వాడుకున్నాడన్నారని అన్నారు. బాధితురాలు పరిహార సొమ్మును ఇవ్వమని పదే పదే కాంతారెడ్డిని అడిగినప్పటికీ.. ఆమెపైనే దౌర్జన్యం చేయడంతో పోలీసులను ఆశ్రయించింది. దీంతో ఫిబ్రవరి 8న కేసు నమోదు చేశారు. ఈ రెండుకేసుల్లో కాంతారెడ్డిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచామని, కోర్టు రిమాండ్‌కు ఆదేశించినట్లు సీఐ తెలిపారు.

అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

వారోత్సవాల్లో జిల్లా న్యాయాధికారి శ్రీనివాసులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేనివని జిల్లా న్యాయాధికారి శ్రీనివాసులు కొనియాడారు. సోమవారం జిల్లా అగ్నిమాపక శాఖ కార్యాలయంలో వారోత్సవాలను నిర్వహించారు. జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయాధికారి శ్రీనివాసులు, అగ్నిమాపక శాఖ ప్రాంతీయ అధికారి భూపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ.. అగ్నిమాపక శాఖ సిబ్బంది పగలు, రాత్రి తేడా లేకుండా ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహిస్తారని కొనియాడారు. అగ్ని ప్రమాదాల నుంచి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా వారు చేసే సేవలు అభినందనీయం అన్నారు. ఈనెల 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించి అన్ని వర్గాల వారికి అవగాహన కల్పిస్తామని అగ్నిమాపక శాఖ ప్రాంతీయ అధికారి భూపాల్‌రెడ్డి తెలిపారు. న్యాయాధికారి శ్రీనివాసులు చేతుల మీదుగా వారోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి నగరంలోని ప్రధాన రోడ్లలో ర్యాలీ చేపట్టి, కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏడీఎఫ్ఓ లింగమయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద మహిళలకు ఉచిత శిక్షణ

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): నిరుపేద మహిళల కోసం అభయ ఫౌండేషన్, అవోపా ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మే నెలలో ఉచిత ఉపాధి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు జయంతి శ్రీనివాసులు శెట్టి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు గల మహిళలకు రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్ తదితర శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగలవారు 9490727460, 9182472138 నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

నీరుంతరాయం




హంద్రీనీవా కాలువలో వర్షపు నీరు నిలిచిన దృశ్యం

హంద్రీనీవా వెడల్పునకు నీటి సమస్య

- తవ్వేకొద్దీ ఊరుతున్న నీరు
- అకాల వర్షాలతో పనులకు అంతరాయం
- హెచ్ఎన్ఎస్ఎస్‌లో జోరుగా అర్త్ వర్కులు

వజ్రకరూరు మండలం పొట్టిపాడు వద్ద జరుగుతున్న బ్లాస్టింగ్ పనులు



గుంతకల్లు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): వేగవంతంగా జరుగుతున్న హంద్రీనీవా వైడెనింగ్ పనులకు డీవాటరింగ్ సమస్యగా మారింది. కాలువ డీప్‌కట్‌లో నీటిని తోడుతున్నా ఊటల కారణంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనికితోడు వేసవిలో అకాల వర్షాల వల్ల డీవాటరింగ్ ఇబ్బందులు రెండింతలయ్యాయి. కెనాల్ వైడెనింగ్ పనులు మూడు కాంట్రాక్టు కంపెనీలకు ఇచ్చినా, పనులు త్వరగా పూర్తిచేయాలన్న టార్గెట్ ఉండటంతో తొమ్మిది థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారా భారీస్థాయిలో మిషనరీని ఇన్‌స్టాల్ చేసి పనులు చేపట్టారు. మట్టికట్టలు ఉన్నచోట్ల ఎంబ్యాంక్‌మెంట్ షిఫ్టింగ్ పనులతోపాటు, డీప్‌కట్‌లో రాతి చట్టలను తొలగించడానికి బ్లాస్టింగ్ పనులను కూడా ఏకకాలం చేపట్టారు. కిందటివారంలో హంద్రీనీవాలో జరుగుతున్న పనులను జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించడంతో పనులు వేగవంతం అయ్యాయి.

అకాల వర్షాలతో అంతరాయం

హంద్రీనీవా వైడెనింగ్ పనులు చేపట్టడానికి ముందే కాలువలో నిలిచి ఉన్న నీటిని తొలగించే పనులను చేపట్టారు. జిల్లాలో డీప్‌కట్ ఉన్న బుగ్గసంగాల, రాగులపాడు పంప్‌హౌస్ దిగువన తదితర ప్రాంతాలలో కెనాల్‌లో నీటి ఊటల కారణంగా యంత్రాలతో నిరంతరాయంగా డీవాటరింగ్ పనులు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతోంది. తోడే కొద్దీ నీరు ఉబికి వస్తుండటంతో బ్లాస్టింగ్ పనులకు అంతరాయం ఏర్పడుతోంది. ఈ పరిస్థితుల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. శుక్రవారం అర్ధరాత్రి, శనివారం మధ్యాహ్నం కుండపోత వర్షాలు కురవడంతో కాలువలోకి ఇన్‌లెట్ల ద్వారా పెద్ద మోతాదులో వర్షపు నీరు వచ్చి చేరుతోంది. దీంతో ఓ వైపు ఎంబ్యాంకింగ్ షిఫ్టింగ్ పనులు చేస్తూనే, డీవాటరింగ్ పనులను ముమ్మరంగా చేపట్టారు.

డీప్‌కట్‌లో బ్లాస్టింగ్

హంద్రీనీవాలో బుగ్గసంగాల, కసాపురం, జీ కొట్టాల, రాగులపాడు పంపుహౌస్ పైవైపున, వీసీ ప్యాపిలి గ్రామాల వద్ద ఉన్న మట్టికట్టలు, అక్విడెక్టు మినహా మిగతా కాలువ లోతుగా ఉండటంతో ఆ ప్రాంతాల్లోనూ వైడెనింగ్ పనులను ప్రారంభించారు. కాలువలో చాలా ప్రాంతాలు రాతిమయంగా ఉండటంతో వైడెనింగ్ కోసం వాటిని గుల కొట్టడానికి బ్లాస్టింగ్ పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. బోరు యంత్రాలతో రాతి చట్టలకు రంధ్రాలు చేసి లోపల ఘాతాలను పేల్చి రాళ్లను ముక్కలుచేసి తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంబ్యాంకింగ్ అర్త్ వర్కులతోపాటు, డీప్‌కట్ వైడెనింగ్ పనులను కూడా ఏకకాలం చేపట్టి నిర్దేత రెండు నెలల్లో వెడెల్పుచేసిన కాలువను సిద్ధం చేయడానికి చర్యలు చేపట్టారు. ఈ నెల 8వ తేదీన జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు వైడెనింగ్ పనులను పరిశీలించారు. ఆ సందర్భంగా జూన్ 12-15 తేదీల్లోగా పనులను పూర్తిచేసి ఖరీఫ్ సీజన్‌కు 3,850 క్యూసెక్కుల నీటిని పారిస్తామని ప్రకటించారు. దీంతో కాంట్రాక్టు కంపెనీలు పనులను వేగవంతం చేశాయి.



కసాపురం వద్ద కాలువలో సిల్టు తొలగింపు పనులు

మట్టికట్టలపై ప్రత్యేక శ్రద్ధ

హంద్రీనీవా కాలువను వెడెల్పు చేసే పనుల్లో భాగంగా ఎంబ్యాంకింగ్ షిఫ్టింగ్‌తోపాటు లైనింగ్ పనులు కూడా చేపట్టాల్సి ఉంటుంది. 3,850 క్యూసెక్కుల స్థాయిలో నీటిని పారించాలంటే మట్టికట్టలు గట్టిగా ఉండాలి. అందుకే బండ్ ప్రాంతం ఉన్నచోటంతా లైనింగ్ చేయనున్నారు. కాలువలో ఇదివరకే నిర్మించిన వంతెన ప్రదేశాల్లో 3,850 క్యూసెక్కుల నీరు పారేలా ముందే జాగ్రత్తలు తీసుకోవడంతో ఇప్పుడు వాటిని పునర్నిర్మించే అవసరం తప్పింది. కాగా గుంతకల్లు మండలంలో కేవలం పది కి.మీ.ల మేర కాలువ ఉండగా, అందులో దాదాపు సగం మట్టికట్టగానే ఉండటంతో ఆ ప్రాంతమంతా సిమెంట్ లైనింగ్ చేయనున్నారు. దీంతో లైనింగ్ ఉన్నచోట్ల బోర్లు రీచార్జ్ కావడం కష్టంగా మారనుంది. ఇదిలా ఉండగా, వంతెనల వద్ద కాలువను వెడల్పు చేసే అవసరం లేనిచోట సిల్టు తొలగింపు పనులను కూడా చేపట్టారు.

ఆకతాయిల వికృత చేష్టలు

● ఎండు గడ్డికి నిప్పు పెడుతున్న వైనం ● గ్రాసం లేక పశువులు విలవిల




ముదిగుబ్బలో కాలిపోతున్న బీడు భూముల్లోని గడ్డి, ఇతర ప్రాంతాల నుంచి ట్రాక్టర్‌లో తెచ్చుకుంటున్న వేరుశనగకట్టె

ముదిగుబ్బ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): గత ఏడాది కురిసిన వర్షాలకు బీడు భూములు, రోడ్ల పక్క, కొండ ప్రాంతాల్లో గడ్డి విపరీతంగా పెరిగింది. మూగజీవాల మేతకు ఎలాంటి ఇబ్బందీ ఉండేది కాదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మేత తినేవి. వేసవి కాలంలో ఎండు గడ్డి గొర్రెలకు ఎంతో సత్తువ ఇచ్చేది. అయితే ఆకతాయిలు బీడు భూములు, కొండలు, రోడ్ల పక్క పెరిగిన గడ్డికి నిప్పుపెడుతున్నారు. దీంతో ఆ ఎండు గడ్డి కాస్తా కాలిపోతోంది. దీంతో మేత లేక మూగజీవాలు విలవిల లాడుతున్నాయి. మండల వ్యాప్తంగా దాదాపు 2.40 లక్షల గొర్రెలు, మేకలు ఉన్నాయి. వేల కుటుంబాలు మూగజీవాల పెంపకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. ఆకతాయిలు బీడు భూముల్లోని గడ్డికి నిప్పుపెడుతుండటంతో ఎటుచూసినా గడ్డి కాలిపోయి.. భూములు మసిబారి కనిపిస్తున్నాయి. గొర్రెల మేత కోసం కాపర్లు నానా అవస్థలు పడుతున్నారు. ఇతర మండలాల నుంచి అధిక ధరకు వేరుశనగ కట్టెని కొనుగోలు చేసి ట్రాక్టర్లలో తెచ్చుకుంటున్నారు.



ఉగాది వరకు మేత ఉండేది

బీడు భూముల్లో ఎండుగడ్డి ఉంటే ఉగాది వరకు గొర్రెల మేతకు చింత ఉండేది కాదు. మాకు 200 వరకు గొర్రెలు ఉన్నాయి. ప్రస్తుతం బీడు భూముల్లో ఎండుగడ్డి ఎటు చూసిన కాలిపోవడంతో మేత లేక ఇబ్బందులు పడుతున్నాం. ముంగారు వర్షం వచ్చే వరకు ఏం చేయాలో దిక్కుతోచడం లేదు.

-సుబహాన్, గొర్రెల కాపరి, ముదిగుబ్బ



వేరుశనగ కట్టెని కొంటున్నాం

మాకు దాదాపు 180 గొర్రెలు ఉన్నాయి. మా గ్రామం చుట్టూ వేల ఎకరాల్లో బీడు భూములు ఉన్నాయి. గొర్రెల మేతకు సౌకర్యంగా ఉండేది. నెలరోజుల్లో ఆ భూముల్లోని ఎండు గడ్డి ఆకతాయిల చేష్టల వల్ల అగ్నికి ఆహుతి అయింది. ప్రస్తుతం గొర్రెల మేతకు ట్రాక్టర్ రూ.30 వేలతో ఇతర ప్రాంతాల నుంచి వేరుశనగ కట్టె కొంటున్నాం.

-రియాజ్, గొర్రెల కాపరి, ముదిగుబ్బ

న్యూస్ బాక్స్

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కదిరి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): జాతీయ అగ్నిమాపక దినోత్సవం నేపథ్యంలో స్థానిక అగ్నిమాపక కేంద్రంలో సోమవారం వారోత్సవాలను ప్రారంభించినట్లు ఇన్‌చార్జీ ఫైర్ అధికారి శ్రీధర్ తెలిపారు. 1944 ఏప్రిల్ 14న ముంబాయిలోని జరిగిన అగ్నిప్రమాదంలో 66 మంది అగ్నిమాపక సిబ్బంది మరణించారని, వారిని స్మరించుకొంటూ ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక అగ్నిమాపక ఉద్యోగులు వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

ఏఐఎస్‌బీ జిల్లా కమిటీ ఏకగ్రీవం



ఏఐఎస్‌బీ కార్యవర్గ సభ్యులు

ధర్మవరం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఆలిండియా స్టూడెంట్స్ బ్లాక్ (ఏఐఎస్‌బీ) సత్యసాయి జిల్లా నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎంపికచేశారు. స్థానిక బీసీ బాలుర సంక్షేమ హాస్టల్‌లో ఏఐఎస్‌బీ ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌బీ జిల్లా అధ్యక్షుడిగా చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోతలయ్య, జిల్లా కోశాధికారిగా అరుణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా రవి, చరణ్, మల్లికార్జున, కార్యదర్శులుగా గౌతమ్, పవన్, గోపీ, సభ్యులుగా భానుప్రసాద్, అశ్వక్,జయద్, నూర్ మహమ్మద్, అమీన్, హరీశ్‌ను ఎంపిక చేశారు.

12న బాడీ బిల్డింగ్ పోటీలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): స్థానిక పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో మే 12న రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఆయన తన నివాసంలో బాడీ బిల్డింగ్ పోటీల పోస్టర్‌ను విడుదల చేసిన ఆయన మాట్లాడారు. జిల్లాలో బాడీ బిల్డింగ్ అసోషియేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో రమేష్, సురేష్, దినేష్, శ్రావన్‌కుమార్‌రెడ్డి, హతావుల్లా, బషీర్, అబ్దుల్ పాల్గొన్నారు.

1.82 కిలోల గంజాయి పట్టివేత

నలుగురి అరెస్టు : డీఎస్పీ

కదిరి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): తనకల్లు మండలం గోవిందువారిపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద గంజాయితో ఉన్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 1.82 కిలోల గంజాయి, 4 సెల్‌ఫోన్లు, రూ.1100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను కదిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ వెల్లడించారు. అరెస్టయిన వారిలో ఒడిశాలోని బాలంగిర్ జిల్లా మహాగ్రామానికి చెందిన తులసి ఫరథుని, అన్నమయ్య జిల్లా ముదివేడు మండలం సాగుటోళ్లపల్లికి చెందిన పిక్ రెడ్డి బాషాకండీ, అదే జిల్లా ములకలచెరువు మండలం ఆవులవారిపల్లికి చెందిన నరసింహులు, తనకల్లు మండలం బాలసముద్రం గ్రామానికి చెందిన సురేందర్ ఉన్నారు. తులసి ఫరథుని ఒడిశా నుంచి గంజాయి తీసుకురాగా.. మిగతా ముగ్గురితో కలిసి విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా.. ఎస్ఐ గోపి, కానిస్టేబుల్ నాగరాజు, వెంకటేష్, నారాయణస్వామి, పి. వెంకటేష్ దాడి చేసి పట్టుకున్నారు. నిందితుల నుంచి 7 ప్యాకెట్లలో ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారని డీఎస్పీ వివరించారు.



అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

హంద్రీనీవాతో కరువుకు చెక్

కాలువ లైనింగ్ పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

కొత్తచెరువు ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): 'హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు పూర్తి అయితే నియోజకవర్గంలోని 193 చెరువులు, రెండు రిజర్వాయర్లను కృష్ణా జలాలతో నింపవచ్చు. దీంతో కరువు పోయి.. ఈ ప్రాంతం కూడా కోస్తాంధ్రగా పాడిపంటలతో కళకళలాడుతుంది.' అని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి అన్నారు. మండలంలోని పోతులకుంట గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను సోమవారం భూమిపూజ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 68 కిలో మీటర్ల హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను రూ.425 కోట్లతో చేపడుతున్నామన్నారు. ఈ ప్రాంతానికి ప్రస్తుతం 1200 క్యూసెక్కుల నీరు మాత్రమే అందుతున్నాయని, ఈ లైనింగ్ పనులు పూర్తీ అయితే 2000 క్యూసెక్కుల నీరు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ తాజాస్వరూప్, ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్‌వీఆర్ఎండీ రాయల్‌రఘు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

ధర్మవరం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన స్థానిక ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాల విద్యార్థులను స్థాని బీజేపీ కార్యాలయంలో సోమవారం సన్మానించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫోన్‌లో ఆ విద్యార్థులను అభినందించి.. పలు సలహాలు.. సూచనలు ఇచ్చారు. భవిష్యత్‌లో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీశ్ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న బీజేపీ నాయకులు

క్రైం న్యూస్..

వైద్యుడి ఇంట్లో చోరీ



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

కొత్తచెరువు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): స్థానిక నెహ్రూనగర్‌లో నివాసం ఉంటున్న డాక్టర్ రమేష్ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. డాక్టర్ రమేష్.. కుటుంబ సభ్యులతో కలిసి.. ఈనెల 8న ఉమ్మడి కడప జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం గాలివీడులో జరిగిన గంగమ్మ జాతరకు వెళ్లాడు. సోమవారం తిరిగి ఇంటికి రాగా.. ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించి.. లోనికి వెళ్లి చూశాడు. దుండగులు బెడ్ రూంలోని బీరువా తలుపులు విరగ్గొట్టి.. అందులోని మూడు తులాల బంగారు నగలు, రూ.50 వేలు చోరీ చేసినట్లు గుర్తించాడు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేపట్టామని అప్‌గ్రేడ్ స్టేషన్ ఇన్‌చార్జి సీఐ సురేష్ తెలిపారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

మహిళపై దాడి.. కేసు నమోదు

ధర్మవరం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): స్థానిక రాంనగర్‌కు చెందిన చింత ఉమామహేశ్వరిపై దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప సోమవారం తెలిపారు. ఉమామహేశ్వరి తన ఇంటి పక్కన లలితమ్మతో ఇంటి ముందు కసువు ఊడ్చుకునే విషయంపై సోమవారం గొడవ పడ్డారు. దీంతో చింత ఉమామహేశ్వరిపై లలితమ్మ, ఆమె కుమార్తె భావన ఇనుప పైపుతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో స్థానికులు ఆమెను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చింతా ఉమామహేశ్వరి ఫిర్యాదు మేరకు లలితమ్మ, భావనలపై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

నాటుసారా ఊట ధ్వంసం

పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): బుక్కపట్నం, పుట్టపర్తి మండలం వెంగళమ్మచెరువు అటవీ ప్రాంతాల్లో సోమవారం దాడులు నిర్వహించి 540 లీటర్ల నాటుసారా ఊటను, నాలుగు లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశామని ఎక్సైజ్ సీఐ నాగరాజు తెలిపారు. నార్సింపల్లికి చెందిన ముగ్గురు, వెంగళమ్మచెరువు పరిధిలోని ఒకరిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ, ఎన్‌ఫోర్స్‌మెంటు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు మనోహర్‌రాజు, ఓంసింహా, బుక్కపట్నం ఎస్ఐ కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితురాలికి సరుకుల అందజేత



సరుకులు అందజేస్తున్న డీటీ

ధర్మవరం రూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓబుళనాయునిపల్లి గ్రామంలో అనిత ఇంట్లో శనివారం రాత్రి విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో ఉన్న సామగ్రి మొత్తం కాలిపోయిన విష యం తెల్సిందే. ఇంట్లోని ఫ్రిడ్జ్, టీవీ, ఫ్యాన్లు, వంటసామగ్రి, సామా న్లు, బట్టలు పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటనపై మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించి సంబంధిత అధికారులతో ఆరా తీశారు. ఆర్డీఓ మహేష్ ఆదేశాలతో డిప్యూటీ తహసీల్దార్ సురేష్‌బాబు ఆ గ్రామానికి వెళ్లి తక్షణ సాయం కింద 20 కేజీల బియ్యం, 2 కేజీల కందిబ్యాళ్లు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కాగా అనిత కుమార్తె ఇంజనీరింగ్ పూర్తిచేయడంతో ఆమెకు తగిన ఉద్యోగ అవకాశాన్ని కల్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

శివాలయం నిర్మాణానికి రూ.50 వేలు విరాళం



విరాళం అందజేస్తున్న కృష్ణమోహన్

ధర్మవరం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలో శివాలయ నిర్మాణానికి దాత మూగులూరు కృష్ణమోహన్, సతీమణి సుప్రసన్న రూ.50 వేలు విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని షిర్డీసాయిబాబా ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు.

సార్.. మా గురించీ పట్టించుకోండి..!

అధ్వాన స్థితిలో గ్రామీణ రహదారులు

నల్లమాడ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే అధ్వానంగా ఉన్న గ్రామీణ రహదారులను బాగు చేయడంపై దృష్టి సారించింది. అయితే ఇంకా గ్రామీణ రహదారులు అలాగే ఉన్నాయి. నల్లమాడ నుంచి దొన్నికోట మీదుగా కదిరికి ప్రధానంగా డబుల్ రోడ్డు ఉంది. ఈ రోడ్డుకు చౌటకుంటపల్లి నుంచి మూలప్పగారిపల్లి సమీపంలో కలిసే లింక్ తారురోడ్డు దాదాపు 20 ఏళ్ల క్రితం నిర్మించారు. గతంలో బస్సులు కదిరి నుంచి దొన్నికోట, మూలప్పగారిల్లి, చౌటకుంటపల్లి మీదుగా నల్లమాడకు వెళ్లేవి. ఈ రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో.. గత వైసీపీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో ఆ బస్సులు మూలప్పగారిపల్లి నుంచి ఎద్దులవండ్లపల్లి తండా మీదుగా నల్లమాడకు వెళ్తున్నాయి. చౌటకుంటపల్లి, ఎద్దులవాండ్లపల్లి గ్రామస్థులు కదిరికి వెళ్లాలంటే దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలోని ఎద్దులవాండ్లపల్లి తండాకు వెళ్లాల్సిన దుస్థితి నెలకుంది. అలాగే చౌటకుంటపల్లి, ఎద్దులవాండ్లపల్లిలో చదువుకుంటున్న విద్యార్థులు నల్లమాడ కు వెళ్లాలంటే ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. చౌటకుంటపల్లి రోడ్డుకు మరమ్మతులు చేస్తే నల్లమాడకు వెళ్లడానికి విద్యార్థులకు, ప్రజలకు అనుకూలంగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

● గాండ్లపెంట: మండలంలోని పలు గ్రామీణ రోడ్లు కంకర తేలి అధ్వానంగా తయారయ్యాయి. కటారుపల్లి నుంచి వయా తుమ్మలబైలు, అలాగే కటారుపల్లి క్రాస్ నుంచి బూ రుగుపల్లి రోడ్డు, గాండ్లపెంట నుంచి జీన్లకుంట రోడ్డు గతంలో తార్ రోడ్డు వేశారు. గత వైసీపీ పాలనలో ఎలాంటి రోడ్డు మరమ్మతు లు చేపట్టలేదు. దీంతో గ్రామీణ రోడ్లు కంకర తేలి అధ్వానంగా తయారయ్యాయి. ఈరోడ్లలో ప్రయాణం చేయాలంటేనే నరకప్రాయంగా ఉంటోందని గ్రామీణులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, నాయకులు,అధికారులు స్పందించి ఈ రోడ్లకు మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



నల్లమాడ : గుంతలమయమైన చౌటకుంటపల్లి రోడ్డు



గాండ్లపెంట: కంకర తేలిన తుమ్మలబైలు రహదారి

ఘనంగా అంబేడ్కర్ జయంతి



పుట్టపర్తి : కార్యక్రమంలో మాట్లాడుతున్న జేసీ

● పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలుర వసతి గృహంలో నిర్వహించిన కార్యక్రమంలో జేసీ అభిషేక్‌కుమార్, ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరక్టర్ బేకరి గంగాధర్, అధికారులు పాల్గొన్నారు.



కదిరి : అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే కందికుంట

● కదిరి : పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఎస్సీ బాలికల వసతి గృహానికి వెళ్లిన ఎమ్మెల్యే.. బాలికలతో కలిసి భోజనం చేశారు. తనకల్లులోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నివాళ్లు అర్పించారు.



బుక్కపట్నం : నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

● బుక్కపట్నం/కొత్తచెరువు: బుక్కపట్నం, కొత్తచెరువలోని అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

● ఓబుళదేవరచెరువు: అమడగూరులో పల్లె రఘునాథ్‌రెడ్డి అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో బుక్కపట్నం, అమడగూరు, ఓడీ చెరువు మండలాల్లో తన సొంత నిధులతో అంబేడ్కర్ విగ్రహాలను ఏర్పాటు చేశామన్నారు.

● అలాగే ధర్మవరం, ఎన్పీకుంట, తనకల్లు, ఓడీసీ, తాడిమర్రి తదితర ప్రాంతాల్లోనూ అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాల వద్ద ఘనంగా నివాళులర్పించారు. .



ధర్మవరం : అంబేడ్కర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు



నంబులపూలకుంట: తహసీల్దార్ కార్యాలయంలో..



తనకల్లు : కేజీబీవీలో నివాళులర్పిస్తున్న ప్రత్యేకాధికారి ఉదయ్‌భాస్కర్



ఓడీసీ : ఎమ్మార్పీఎస్ నాయకుల ర్యాలీ



తాడిమర్రి : జనసేన నాయకుల నివాళి



ధర్మవరం మండలం చిగిచెర్ల గ్రామంలో..



కదిరి : నివాళులర్పిస్తున్న జనసేన నాయకులు

నేడు టీడీపీ కార్యకర్తల సమావేశం

బుక్కపట్నం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): స్థానిక బసవేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం టీడీపీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ చింతా మల్లిరెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఇందులో గ్రామ కమిటీలను ఎన్నుకుంటామని, కావున బూత్ కమిటీ నాయకులు, స్టోర్ డీలర్లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

న్యూస్ బాక్స్

తాగునీటికోసం వినూత్న నిరసన



ఖాళీ బిందెలతో అంబేడ్కర్ జయంతి నిర్వహిస్తున్న ప్రజలు

గోరంట్ల, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలసముద్రం జాతీయరహదారి కూడలిలో గుట్టపై నివాసముంటున్న ప్రజలు తాగునీటికోసం వినూత్న రీతిలో సోమవారం ఆందోళన చేపట్టారు. సీపీఎం ఆధ్వర్యంలో వారు తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు తదితర సౌకర్యాలు కల్పించాలని నిరసన తెలిపారు. డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి 135వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎర్రజెండాలు పట్టుకుని, మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేష్, ఆంజనేయులు, బాబా, నాగమణి, ఆంజనమ్మ, వైశాలి, రత్న, వెంకటమ్మ, సారమ్మ, ఆశారాణి, అనూషా, మమత, గంగా, శాంతి పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలకు తూట్లు పొడిచిన బీజేపీ



మాట్లాడుతున్న వేమయ్య యాదవ్

పెనుకొండ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): బీజేపీ ప్రభుత్వం అంబేడ్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు దాటినా నేటికీ పేదవారికి రాజ్యాంగ ఫలాలు అందడంలేదని అన్నారు. సోమవారం పెనుకొండకు వచ్చిన ఆయన స్థానిక ఆర్అండ్బీ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడారు. బీజేపీ నాయకులు కుట్రపూరిత వ్యవహారాలను నడుపుతున్నారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం రిజర్వేషన్‌లేని రాజ్యాంగం ఉండాలని గతంలో హెగ్డేవార్ రిజర్వేషన్‌లేని రాజ్యాంగం కావాలని కోరారని వాటినే నేటికీ కొనసాగిస్తున్నారని బీజేపీపై ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీరని నష్టం కలిగిస్తోందన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఆంధ్రాకు తీరని అన్యాయం చేశారన్నారు. బీజేపీ తన పద్ధతులు మార్చుకుని ప్రజా సంక్షేమానికి కృషిచేయాలన్నారు. డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, జయమ్మ, ఏఐటీయూసీ నాయకులు రమేష్, కిష్టప్ప, మల్లికార్జున, వెంకటరాముడు, చాంద్‌బాషా, జాఫర్‌వలి, నరసింహులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడి దౌర్జన్యం



నీటి తొట్టెను ధ్వంసం చేసిన దృశ్యం

పెనుకొండ టౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పశువుల కోసం ఏర్పాటుచేసిన నీళ్లతొట్టె అడ్డుగా ఉందని వైసీపీ నాయకుడు శ్రీనివాసులు దానిని ధ్వంసం చేశాడు. దీనిపై సోమవారం రాంపురం పంచాయతీ కార్యదర్శి జమీర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన మేరకు గతంలో రాంపురం సమీపంలో పశువులకోసం ఎన్ఆర్ఈజీఎస్ కింద నీటితొట్టె ఏర్పాటు చేశారని, అయితే వారి పొలాలకు అడ్డుగా ఉందని ఎవరికీ సమాచారం ఇవ్వకుండా దానిని ధ్వంసం చేశారని కార్యదర్శి ఫిర్యాదు చేయడంతో శ్రీనివాసులుపై కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు. ఈక్రమంలో శ్రీనివాసులు దౌర్జన్యంపై స్థానిక పాడిరైతులు వేసవి కాలంలో నీటికి ఇబ్బంది పడుతున్నామని అంటున్నారు.

ఉపాధి కూలీలకు నీరు, నీడ ఏర్పాటు చేయాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సర్పంచ్ నరసింహులు

సోమందేపల్లి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు నీరు, నీడను పనిప్రదేశంలో కల్పించాలని మాగేచెరువు సర్పంచ్ నరసింహులు కోరారు. సోమవారం పని ప్రదేశానికి వెళ్లిన ఆయన కూలీలతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మే, జూన్ నెలల్లో ఎండలు అధికంగా ఉంటాయన్నారు. అలాంటి సందర్భంలో కూలీలకు కనీసం నీరు, నీడను ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. వెంటనే పనిప్రదేశాల్లో నీరు, నీడను ఏర్పాటు చేసి కూలీలు వడదెబ్బకు గురికాకుండా చూడాలన్నారు.

శిథిలావస్థలో తాగునీటి ట్యాంకు



కూలేందుకు సిద్ధంగా ఉన్న నీటి ట్యాంకు

మడకశిర రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యు.రంగాపురం గ్రామం హైవే రోడ్డు పక్కన ఓవర్ ట్యాంకు శిథిలావస్థకు చేరడంతో నిరుయోగంగా మారింది. ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ ట్యాంక్‌ను గ్రామంలో రోడ్డు పక్కన నిర్మించారు. కొద్ది కాలం క్రితం కొడికొండ నుంచి శిర వరకు రోడ్డు వేశారు. రోడ్డు పక్కన బండ ఉండడంతో ఆ బండను హైవే వారు యంత్రలతో తొలగించారు. ఆ సమయంలో బండపై ఉన్న ఓహెచ్ఆర్ ట్యాంక్ మరింత దెబ్బతిని పగుళ్లు ఏర్పడ్డాయి. ట్యాంకు ఎప్పుడు కూలుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ట్యాంకును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

కమనీయం.. సీతారాముల కల్యాణం



సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్న పండితులు

పెనుకొండ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా పట్టణంలోని అతిపురాతనమైన శ్రీరామమందిరంలో సోమవారం రాత్రి సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు శ్రీధర్‌శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య కల్యాణం జరిపించారు. కల్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం గావించారు.

ఆకట్టుకున్న ఉట్లపరుష

శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని వజ్రాలపేటలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన ఉట్లపరుష అందరినీ ఆకట్టుకుంది. ఆలయం ముందు ఏర్పాటుచేసిన ఉట్లమానుకు బురదపూసి వాటిని ఎక్కడానికి యువకులు ప్రయత్నించడం, బురదవల్ల జారి కిందపడటం మళ్లీ ప్రయత్నించడం ఆకట్టుకుంది. చివరకు యువకులంతా కలిసి ఒక యువకుడిని ఉట్లమాను ఎక్కించారు. మంగళవారం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు త్రివేంద్రనాయుడు తెలిపారు.



ఉట్లమాను ఎక్కుతున్న యువకులు

మడకశిరపై నిఘా నేత్రం: ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మడకశిర పట్టణంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా, పోలీసుల నిఘా నేత్రం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. సోమవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామితో కలిసి సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉంచిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఇటీవల పట్టణ వాసులతో సమావేశం నిర్వహించి అందరి సమన్వయంతో సీసీ కెమెరాల ఏర్పాటుపై చర్చించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ చొరవతో పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పట్టణంలో 32 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డీఎస్పీ నరసింగప్ప, సీఐలు నాగేష్ బాబులతో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో పట్టణం చుట్టూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు నిఘా నేత్రలు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. సీసీ కెమెరాలతో నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యాదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాల ఏర్పాటును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

సమస్యలు పరిష్కరించాకే.. ఓటు అడుగుతాం

● ఇందిరమ్మ కాలనీలో టీడీపీ నాయకుల పర్యటన

హిందూపురం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): కొల్లకుంట వద్ద ఉన్న ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించాకే మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడుగుతామని టీడీపీ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎమ్మెల్యే పీఏ వీరయ్య అన్నారు. సోమవారం ఇందిరమ్మ కాలనీలో వారు పర్యటించారు. కాలనీలో వెయ్యి దాకా ఇళ్లు ఉన్నాయి. వీటికి ఇంటి గుత్తులేదు. దీనివల్ల నీటి కొళాయి ఏర్పాటుకు ఆస్కారం లేదని కాలనీవాసులు తెలిపారు. దీనిపై స్పందించిన నాయకులు మంగళగిరి తరహాలో ప్రస్తుతం ఇల్లు నిర్మించుకుని నివాసాలున్నవారి పేరుమీద పట్టాలు ఇప్పించి రిజిస్టర్ అయ్యేవిధంగా చూస్తామన్నారు. దీంతోపాటు కాలనీలో సీసీరోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఏడాదిలోపే కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. అవసరమైతే నెలలోపే ఇంటిపట్టాలు ఇప్పిస్తామన్నారు. ఇదిలా ఉండగా ఇందిరమ్మ కాలనీలో 800 నుంచి వెయ్యిమందిదాకా ఇల్లు ఒకరిపై పట్టా ఒకరిపై ఉన్నాయి. దీనివల్ల ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు. టీడీపీ నాయకులు నాగరాజు, బాలాజీ, శేఖర్, రామక్రిష్ణ, రంగప్ప, అనిల్ పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ రమేష్, శ్రీనివాసరావు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

అగళి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు గాయపడ్డారు. అగళి మండలం ఇరిగేపల్లి గొల్లహట్టి హైవేలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. ఏఎస్ఐ బషీర్ తెలిపిన మేరకు శిర నుంచి వైసీపీ రొళ్ల మండల కన్వీనర్ నరసింహారెడ్డి రొళ్లకు వస్తుండగా ఇరిగేపల్లి గొల్లహట్టి గ్రామానికి చెందిన మైక్ సెట్ తిమ్మరాజు అతివేగంతో వచ్చి ద్విచక్రవాహనంపై వెళుతున్న నరసింహారెడ్డిని ఢీకొన్నాడు. నరసింహారెడ్డికి తీవ్రంగా గాయపడగా కర్ణాటకలోని తుమకూరు ఆసుపత్రికి తరలించారు. గొల్లహట్టి గ్రామానికి చెందిన తిమ్మరాజు స్వల్పగాయాలతో స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ద్విచక్రవాహనాలను ఎస్ఐ స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

ఆటో ప్రమాదంలో ఇద్దరు..

గోరంట్ల: మండలంలోని గంగంపల్లి సమీపంలో ఆటో ప్రమాదంలో లక్ష్మీదేవి, ధనేనాయక్ తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని పొప్పనపల్లితండాకు చెందిన సూర్యనాయక్, లక్ష్మీదేవి దంపతులు సోమవారం సొంత ఆటోలో వెళ్తుండా ప్రమాదం చోటు చేసుకుంది. లక్ష్మీదేవి తీవ్రవం గా గాయపడగా, ధనేనాయక్ స్వల్పంగా గాయపడ్డారు. వెంటనే ఇరువురిని గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా, డాక్టర్ ఉషా చికిత్సలు చే సి, లక్ష్మీదేవిని మెరుగైన చికిత్స కోసం హిందూపురం తరలించారు.

కర్ణాటక మద్యం పట్టివేత.. ఇద్దరి అరెస్టు

మడకశిర రూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని టీడీపల్లి గ్రామంలోకి అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు గురునాథ్‌రెడ్డి. శంకర్ తెలిపారు. వారు మాట్లాడుతూ.. కర్ణాటక నుంచి 318 మద్యం ప్యాకెట్లు స్కూటర్‌లో తరలిస్తున్నారన్నారు. తమకు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఇద్దరిని పట్టుకుని వారిపై కేసు నమోదు చేసి మద్యం,స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పట్టుకున్న మద్యం విలువ రూ.15 వేలు ఉంటుందన్నారు.

శాంతిభద్రతల విషయంలో రాజీపడం: డీఎస్పీ

పెనుకొండ టౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎటువంటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని డీఎస్పీ నరసింగప్ప అన్నారు. సోమవారం పెనుకొండ డీఎస్పీగా ఆయన బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన డీఎస్పీ వెంకటేశ్వర్లు డీఐజీ కార్యాలయానికి అటాచ్ చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఎస్పీ రత్నను మర్యాదపూర్వకంగా డీఎస్పీ కలిశారు.



ఎస్పీ రత్నకు బొకే అందిస్తున్న డీఎస్పీ

నడిపించుకుని స్టేషన్‌కు తరలించడం ఏంటి?

● పోలీసుల తీరుపై వైసీపీ నాయకుల మండిపాటు

హిందూపురం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): టీడీపీ సానుభూతిపరుడు మోహన్ ఇంటివద్దకు వెళ్లి ఇనుపరాడ్‌తో హల్‌చల్ చేసిన వైసీపీ నాయకుడు వాల్మీకి లోకేష్‌ను పోలీసులు నడిపించుకుని స్టేషన్‌కు తీసుకెళ్లడంపై ఆ పార్టీ నాయకులు మండిపడ్డారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారుల విలేకరులతో మాట్లాడుతూ.. లోకేష్‌తోపాటు నవీన్ అనే యువకుడికి బేడీలు వేసి నడింపించుకుని స్టేషన్‌కు తీసుకొచ్చారన్నారు. ఇలా చేయడం సమంజసం కాదన్నారు. తప్పుచేసి ఉంటే రిమాండుకు పంపాలన్నారు. ఇలా చేయడం సబబు కాదన్నారు. దీనిపై వన్‌టౌన్ సీఐ రాజగోపాల్‌నాయుడును వివరణకోరగా వాల్మీకి లోకేష్ మోహన్ ఇంటివద్దకు వెళ్లి హంగామా చేశాడు. చంపేస్తానని బెదిరించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు సోమవారం మధ్యాహ్నం లోకేష్‌ను తీసుకొచ్చేందుకు ప్రయత్నించగా మూడుసార్లు తప్పించుకునేందుకు ప్రయత్నించాడని, అంతేకాక పోలీసులపైనే తిరగ బడ్డాడన్నారు. దీంతో అతన్ని అలా తీసుకురావాల్సి వచ్చిందని, అంతేకాక అతనిపై పలుకేసులు ఉన్నాయని రౌడీషీట్ కూడా నమోదైందన్నారు. నిబంధనల ప్రకారమే అతన్ని స్టేషన్‌కు తీసుకువచ్చామన్నారు.

గ్రామీణ కళలను ప్రోత్సహించాలి

చిలమత్తూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): తెలుగు ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు చిహ్నాలుగా ఉన్న కళలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని తేనె తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అంజినప్ప పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దేమకేతేపల్లిలో ట్రస్టు ఆధ్వర్యంలో కళాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ కళాకారులను అభినందిస్తూ వారిని ప్రోత్సహించే విధంగా ఆయా కళలలో నైపుణ్యం కలిగిన వారిని ప్రసంశించారు. ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు ప్రజలు సంస్కృతి సంప్రయాదాలను భవిష్యత్తు తరాల వారికి తెలియజేయడానికి కళాకారులు ఓ వారధిలా పనిచేస్తాయన్నారు. వారిని ప్రోత్సహించాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు. ప్రస్తుతం కళాకారులు పడుతున్న అవస్థలపై ఆయన వివరించారు. ప్రభుత్వాలు గ్రామీణ కళలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకొని కళాకారులకు అండగా నిలవాలన్నారు. పూర్వపు సంస్కృతి సంప్రదాయాలను బతికించుకోవాలంటే కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. హార్మోనిస్టులు రామాంజనేయులు, శివశంకర్‌రెడ్డి, నరసింహమూర్తి, హరిదాసు లక్ష్మీనారాయణలకు సీనియర్ కళాకారుడు దేమకేతేపల్లి రామనాథరావు ప్రసంశాపత్రాలను అందజేశారు. ట్రస్టు డైరెక్టర్ పెద్దరికం సాయి పాల్గొన్నారు.



కళాకారులకు ప్రశంసాపత్రాలను అందిస్తున్న దృశ్యం



కోనాపురంలో ఎండిపోయిన బావిలోకి ఊటనీరు రావడంతో తొణికిసలాడుతున్న దృశ్యం

గంగమ్మ పైపైకి..!

పెనుకొండ రూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ పాలనలో వేసవిలో బోరుబావుల్లో నీరులేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ధప్రాతిపదికన గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి హంద్రీనీవా కాలువకు నీటిని విడుల చేశారు. ఈక్రమంలో పెనుకొండ చుట్టుపక్కల గ్రామాల్లో ఎండిన బావుల్లో నీరు సమృద్ధిగా ఉంటోంది. దీంతో బోరుబావుల్లో నీరు రావడంతో ఆయా గ్రామాల్లోని రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలిపారు. హంద్రీనీవా కాలువద్వారా రెండునెలలుగా నీరు విడుదల కావడంతో పెనుకొండ, సోమందేపల్లి, తదితర ప్రాంతాల్లో చెరువులు నిండి నీటితో తొణికిసలాడుతున్నాయి. దీంతో రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీ బీకే పార్థసారథి

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దాం: ఎంపీ బీకే

పెనుకొండ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దామని హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి అన్నారు. సోమవారం అంబేడ్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఎంపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేడ్కర్ సర్కిల్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. టీడీపీ నాయకులు జీవీపీనాయుడు, సుబ్బరత్నమ్మ, రొద్దం నరసింహులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల్లో వెలుగు నింపిన అంబేడ్కర్

● ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మడకశిర టౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అణగారిన, బడుగు,బలహీన వర్గాలలో వెలుగు నింపిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతి వేడుకలను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామితో కలసి నిర్వహించారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం, పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మంజునాథ్, ఆర్.జయకుమార్, భక్తర్, లక్ష్మీనారాయణ, తిమ్మరాజు, బేగార్లపల్లి రవి, నరేష్ కన్నా పాల్గొన్నారు.



పెనుకొండ ఆస్పత్రిలో అన్నదానం చేస్తున్న బీజేపీ నాయకులు



హిందూపురంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు



గోరంట్లలో...



పెనుకొండలో టీడీపీ నాయకులు



లేపాక్షిలో...



సోమందేపల్లిలో...



అగళిలో అంబేడ్కర్ చిత్రపటాన్ని రథంలో ఉంచి ఊరేగిస్తున్న దృశ్యం



మడకశిర మండలం జమ్మానిపల్లిలో...



పావగడలో...